క్లుప్తంగా

మున్సిపల్ అధికారులకు ఐడీ కార్డులు అందజేత

ఆర్మూర్‌టౌన్: మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య, కమిషనర్ రాజు ఐడీ కార్డులను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ హయూమ్, శానిటరీ ఎస్సై గజానంద్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జెన్‌కో ఉద్యోగుల నిరసన



బాల్కొండ: ఎస్సారెస్పీ వద్ద ఉన్న జల విద్యుదుత్పత్తి కేంద్రంలో పనిచేస్తున్న జెన్‌కో ఉద్యోగుల నిరసన కొనసాగుతోంది. శనివారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం నిర్మించ తలపెట్టిన 800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్‌లో సింగరేణిని భాగస్వామ్యం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు నినాదాలు చేశారు. జెన్‌కో ద్వారానే నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యాదవులు రాజకీయంగా ఎదగాలి



బాల్కొండ: యాదవులు ఐక్యమత్యంతో ఉంటు రాజకీయంగా ఎదగాలని టీపీసీసీ అధికారి ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్ అన్నారు. ముప్కాల్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన బాల్కొండ నియోజకవర్గ స్థాయి యాదవుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. గతంలో కొన్ని ప్రభుత్వాలు యాదవులను రాజకీయంగా ఎదగనివ్వకుండ కుట్రలు చేశాయన్నారు. ప్రస్తుతం యాదవుల సత్తాను చాటాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల యాదవ సంఘం అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మాస పూజోత్సవం



బాల్కొండ: మండల కేంద్రంలో అయ్యప్ప ఆలయంలో శనివారం అయ్యప్ప మాస పూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి నెల 5న గణేశ్ మహరాజ్ ఆధ్వర్యంలో మాస పూజోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ సందర్భగా అయ్యప్ప స్వామి 18 మెట్ల పూజ చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నిమిషాంబ దేవీ ఆలయంలో..

మండల కేంద్రంలోని నిమిషాంబ దేవీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

27 నామినేషన్‌లు దాఖలు



బోధన్‌టౌన్: బోధన్ పట్టణ అభివృద్ధి కమిటీకి మొదటి రోజు శనివారం 27 నామినేషన్‌లు దాఖలయ్యాయి. ఎన్నికల కమిటీ ప్రతినిధులు నామినేషన్లను స్వీకరించారు. పట్టణ అభివృద్ధి కమిటీ కోసం జారీ అయిన ఎన్నికల నోటిఫికేషన్‌లో భాగంగా అధ్యక్ష పదవీకి 3, ప్రధాన కార్యదర్శి పదవీకి 6, కోశాధికారి పదవీకి 7, ఉపాధ్యక్ష పదవీకి 5, కార్యదర్శి పదవీకి 6 నామినేషన్‌లు దాఖలయ్యాయని ఎన్నికల కమిటీ ప్రతినిధులు పోశెట్టి, శంకర్, అంబెల్లి శంకర్, అజయ్, సాయిలు తెలిపారు.

ఉపాధ్యాయులకు సన్మానం



బోధన్‌టౌన్: లయన్స్ క్లబ్‌ఆఫ్ ఆచన్‌పల్లి ఆధ్వర్యంలో పట్టణంలోని రైస్‌మిల్ అసోసియేషన్ భవన్‌లో ఉపాధ్యాయులను శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్‌ఆఫ్ ఆచన్‌పల్లి కార్యదర్శి రామకృష్ణ, క్లబ్ ప్రతినిధులు గణపతిరెడ్డి, శ్రీకాంత్, సాంబిరెడ్డి, కృష్ణమోహన్, పుబ్బారావు, ప్రసాద్, సత్యానారాయణ, ఉపాధ్యాయులు దుర్గావావు, ఎస్ అశోక్‌కుమార్, మల్లారెడ్డి, తదితరులు ఉన్నారు.

చిత్తూ చిత్తూల బొమ్మ..

- గ్రామాల్లో కొనసాగుతున్న బతుకమ్మ సంబురాలు
- స్థానిక చెరువుల్లో నిమజ్జనం



బాల్కొండ: నవీన్ పబ్లిక్ పాఠశాలలో విద్యార్థులు



బాల్కొండ: కృష్ణవేణి పాఠశాలలో బతుకమ్మ సంబురాల్లో ఉపాధ్యాయులు

డొంకేశ్వర్/ బాల్కొండ/ మాక్లూర్/ నందిపేట/ ఆర్మూర్/ వర్ని/ నవీపేట: చిత్తు చిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ.. బంగారు బొమ్మ దొరికెనమ్మో ఈ వాడలోన, బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని గ్రామాల్లో బతుకమ్మ సంబురాలు శనివారం ఉత్సాహంగా కొనసాగాయి. డొంకేశ్వర్ మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మహిళా ఉద్యోగులు బతుకమ్మను పూలతో అలంకరించి ఆడిపాడారు. అనంతరం స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. బాల్కొండ మండల కేంద్రంలో నవీన్ పబ్లిక్, కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మ సం



డొంకేశ్వర్ పీహెచ్‌సీలో..

బురాలు నిర్వహించారు. కోలాటమాడుతు బతుకమ్మలను స్థానిక ఊర చెరువులో నిమజ్జనం చేశారు. మాక్లూర్ మండలంలోని దాస్‌నగర్‌లో ఉన్న విజయ్ రూరల్ ఇంజినీరింగ్ కాలేజ్‌లో బతుకమ్మ సంబురాలు చేపట్టారు. నంది పేట మండలంలోని అయిలాపూర్ ప్రభుత్వ జూ నియర్ కళాశాలలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు బతుకమ్మ ఆటలు ఆడారు. అనంతరం స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. ఆర్మూర్ పట్టణంలోని సిద్దార్థ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబురాలు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ రాజారాం యాదవ్ ప్రారంభించారు. విద్యార్థులు తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో సంబురాలు చేపట్టారు. మోస్రా మండల కేంద్రంతో పాటు గోవురు గ్రామంలో బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా నిర్వహించారు. నవీపేట మండల కేంద్రంలో బతుకమ్మ సంబురాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం నిజాంసాగర్ కాలువ, దర్యాపూర్, తడగామ చెరువులో నిమజ్జనం చేశారు.



మాక్లూర్ వీఆర్‌ఈసీలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు



నందిపేట అయిలాపూర్ కళాశాలలో..



ఆర్మూర్: సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో..

రైతులను మోసగిస్తే సహించం

వేల్పూర్: సోయాబీన్ కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సగం పంటను మాత్రమే కొనుగోలు చేస్తే సహించేది లేదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. బాల్కొండ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శేఖర్‌రెడ్డి, ఏలియా, నాగదర్‌రెడ్డి, పాలెపు బాల్‌రాజ్, రేగుల్లరాములు, దొల్ల రాజేశ్వర్‌రెడ్డి, మోతె రాజేశ్వర్, ఇతర నాయకులు శనివారం వేల్పూర్‌లో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సోయాబీన్ కొనుగోలు కేంద్రాల్లో ఎకరానికి ఆరు క్వింటాళ్ల మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, మిగతా పంటను రైతులు ఎక్కడ అమ్ముకోవాలని ప్రశ్నించారు. ఎకరానికి సుమారు 12 క్వింటాళ్ల సోయాబీన్ పంట దిగుబడి వస్తోందన్నారు. పూర్తి పంటను కొనుగోలు చేయలేనప్పుడు కేంద్రాలు ఏర్పాటు చేసి ఏం లాభమని ప్రశ్నించారు. అంతేగాక మద్దతు ధరతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న రూ. 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేదాకా పోరాడుతామని అన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

బీజేపీ మండల ఎన్నికల కన్వీనర్‌గా సుదర్శన్



బోధన్: మండలంలోని అమ్దాపూర్ గ్రామానికి చెందిన సిర్ప సుదర్శన్ బీజేపీ ఎమ్మెల్సీ పట్టు భద్రుల ఎన్నికల బోధన్ మండల కన్వీనర్‌గా ఎన్నికయ్యారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీ పట్టుభద్రుల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

ఆర్మూర్‌టౌన్: ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎన్నిక కోసం డిగ్రీ పూర్తి చేసిన వారు తమ పేర్లను ఓటరుగా నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ నాయకుడు, సిద్దార్థ డిగ్రీ కాలేజీ చైర్మన్ రాజారాం యాదవ్ అన్నారు. పట్టణంలోని సిద్దార్థ డిగ్రీ కళాశాలలో శనివారం పట్టభద్రుల ఓటరు నమోదు దరఖాస్తులను రాజారాం యాదయ్ విడుదల చేశారు. విద్యావంతులైన పట్టభద్రులు.. ప్రజల కోసం, విద్యార్థి, నిరుద్యోగుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న వ్యక్తులను ఎన్నుకోవాలని సూచించారు. నవంబర్ 6 వరకు అర్హులైన గ్రాడ్యుయేట్లు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మేకల కృష్ణ, జి.లింగం యాదవ్, సీవీఆర్ కాలేజ్ కరస్పాండెంట్ గిరిరాజ్, ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్, సిద్దార్థ డిగ్రీ కాలేజ్ డైరెక్టర్ నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఓటరు నమోదు దరఖాస్తులతో రాజారాం యాదవ్

నిరసన ప్రదర్శనను విజయవంతం చేయండి



వేల్పూర్: జిల్లా కేంద్రంలో ఈనెల 9న చేపట్టిన ఎమార్పీఎస్ నల్లజెండాల నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కనక ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి మందప్రభాకర్, నాగం రాజేశ్, బాలకిషన్, ప్రశాంత్, నాయకులు శనివారం వేల్పూర్‌లో విలేకరులతో మాట్లాడారు. వర్గీకరణ అమలు చేసిన తర్వాతే ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి డీఎస్సీ ఫలితాలు విడుదల చేయడం అన్యాయమన్నారు. వర్గీకరణ అమలులో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ చేపట్టే నల్లజెండాల ప్రదర్శనను విజయవంతం చేయాలని వారు కోరారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయం

ఆర్మూర్: ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయమని బీజేపీ సీనియర్ నాయకుడు లోక భూపతిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆర్మూర్ పట్టణంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బీజేపీ పట్టణ కన్వీనర్ మిరియాల్కర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఓటు నమోదు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గతంలో ఓటు హక్కు నమోదు చేసుకున్న పట్టభద్రులు సైతం విధిగా తిరిగి తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రెంజర్ల గంగారాం, జెస్సు అనిల్ కుమార్, పాల్కం వేణు, పులి యుగందర్, దొండి ప్రకాశ్, రెడ్డబోయిన దక్షిణ మూర్తి పాల్గొన్నారు.



ఓటు నమోదును ప్రారంభిస్తున్న భూపతిరెడ్డి

టీపీసీసీ అధ్యక్షుడికి సన్మానం

బోధన్: టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను బోధన్‌కు చెందిన ఒకినోవా కరాటే సంస్థ మాస్టర్ అశోక్ కుమార్ రోడే, పలువురు కాంగ్రెస్ నాయకులు శనివారం జిల్లా కేంద్రంలో కలిసి సన్మానించారు. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గడ్డం వెంకటస్వామి జయంతి



జెన్‌కో కార్యాలయంలో నివాళులు అర్పిస్తున్న ఉద్యోగులు, సిబ్బంది



ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో..

బాల్కొండ/ ఆర్మూర్‌టౌన్/ రుద్రూర్/ నందిపేట్: కేంద్ర మాజీ మంత్రి జి వెంకటస్వామి జయంతి వేడుకలను శనివారం జెన్‌కో కార్యాలయంలో జెన్‌కో ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఇంజినీర్లు, కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు. ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో కేంద్ర మాజీ మంత్రి వెంటకస్వామి జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య, రాష్ట్ర విత్తనాభివద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. రుద్రూర్ మండల సమీకృత కార్యాలయ భవన సముదాయంలో గడ్డం వెంకట స్వామి (కాకా) జయంతి నిర్వహించారు. నందిపేట మండలంలోని అయిలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గడ్డం వెంకటస్వామి(కాకా) జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నందిపేట: అయిలాపూర్‌లో అధ్యాపకులు, విద్యార్థులు



రుద్రూర్ మండల కాంప్లెక్స్‌లో..

బతుకమ్మ ఉత్సవాలను విజయవంతం చేయాలి

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జంబిహనుమాన్ ఆలయంలో ఆదివారం బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు విజయభారతిరెడ్డి, బీజేపీ పట్టణశాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా విజయభారతిరెడ్డి మాట్లాడుతూ.. బతుకమ్మ ఉత్సవాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జంబిహనుమాన్ ఆవరణ ప్రాంతాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు ద్యాగ ఉదయ్, పాల్కం వేణు, మందుల బాలు, రంగన్న, కలిగోట ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ జిల్లా కన్వీనర్‌గా శ్రీనివాస్

వర్ని: బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కన్వీనర్‌గా వర్ని మండలంలోని పాత వర్ని గ్రామానికి చెందిన ఆత్నాల శ్రీనివాస్ శనివారం ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ నియామకపత్రాన్ని శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు.

సంక్షిప్తం

బహిరంగ సభకు బీసీలు హాజరు కావాలి

పెర్కిట్: తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాల్కొండ మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించే బహిరంగ సభకు బీసీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుభాష్‌గౌడ్ పిలుపునిచ్చారు. బాల్కొండ తెలంగాణ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించే బహిరంగ సభకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్‌గౌడ్ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కమ్మర్‌పల్లి: హార్వెస్టర్ ఢీకొని మృతి చెందిన బీజేపీ నాయకుడు చింత గణేశ్ కుటుంబ సభ్యులను పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్లికార్జున్‌రెడ్డి శనివారం పరామర్శించారు. ఆయన వెంట మల్లేశ్‌యాదవ్, చింత ప్రవీణ్ ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

బాల్కొండ: మండలంలోని బోదేపల్లి గ్రామానికి చెందిన గేదెల కాపారి మల్లయ్య మృతి చెందడంతో బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి రూ. 5 వేల ఆర్థికసాయం అందించారు. పార్టీ నాయకులు బాధిత కుటుంబానికి నగదును శనివారం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కొత్త చట్టాలపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాణి



ఆర్మూర్‌లో అవగాహన కల్పిస్తున్న రామకృష్ణ

బోధన్: నేరాల నియంత్రణ, శాంతిభద్రతల రక్షణకు క్షేత్ర స్థాయిలో విధులు నిర్వర్తించే అధికారులకు తప్పని సరిగా కొత్తగా తీసుకొచ్చిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని బోధన్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిదిరాల రాణి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్యాంరావు సూచించారు. శనివారం పట్టణ కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో డివిజన్ స్థాయి పోలీసు, అటవీ, ఎక్సైజ్ శాఖల అధికారులకు కొత్త చట్టాలపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిదిరాల రాణి 'భారతీయ న్యాయ సంహిత-2023, భారతీయ నాగరికి సురక్ష సంహిత-2023 చట్టాల వివరాలను వివరించారు. భారతీయ సాక్ష్యం అధినియం న్యాయం-2023పై పీపీ శ్యాంరావు తెలిపారు. స్థానిక ఏసీపీ శ్రీనివాస్, అర్బన్, రూరల్ సీఐ వెంకటనారాయణ, విజయబాబు, రుద్రూర్ సీఐ జయేశ్‌రెడ్డి, ఎస్సైలు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో..

ఆర్మూర్‌టౌన్: నూతన చట్టాలపై పోలీసులకు ఎప్పటికప్పుడు అవగాహన కలిగి ఉండాలని అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి రామకృష్ణ, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ ఖాందేశ్ అన్నారు. శనివారం ఆర్మూర్ కోర్టు సముదాయంలో నూతన చట్టాలపై సమీక్ష నిర్వహించారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం 2023పై పోలీస్ అధికారులకు అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి, భీంగల్ సీఐ నవీన్ కుమార్, ఎస్సైలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



బోధన్: శ్రీమాత్రే దుర్గాదేవి మండపంలో పూజలు చేస్తున్న భక్తులు



నందిపేట: కాల్‌పూర్ ఆశ్రమంలో..

బోధన్/ నందిపేట్/ రుద్రూర్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బోధన్ పట్టణ కేంద్రంలోని తట్టికోట కాలనీలో ఉన్న శ్రీమాత్రే దుర్గా దేవీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి అమ్మవారి చిత్రపటానికి పల్లకీ సేవ చేపట్టారు. పల్లకీ సేవను పెద్దహనుమాన్ ఆలయం వరకు కొనసాగించారు. అక్కడ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మండపానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మండపం ప్రధాన అర్చకుడు ఉదయ్ కిరణ్‌శర్మ దేవీ శరన్నవరాత్రి విశిష్టతను భక్తులకు వివరించారు. దేవీమాత దీక్షాపరులు, భక్తులు పాల్గొన్నారు. నందిపేట మండలంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. కాల్‌పూర్ ఆశ్రమంలో ప్రతిష్ఠించిన దుర్గామాత అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు మహాచండి యాగం చేశారు. అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేసి ఒడి బియ్యం పోశారు. రుద్రూర్ మండల కేంద్రంలోని శ్రీరేణుక ఎల్లమ్మ దేవీ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అన్నపూర్ణ మాతగా అమ్మవారు దర్శనమిచ్చారు. నిత్య హోమం చేపట్టారు. పొతంగల్ మండల కేంద్రంలో శ్రీవివేకానంద యూత్ ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. గాయత్రి మాతగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమాల్లో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

కబ్జా భూమిని స్వాధీనం చేసుకోవాలి

రుద్రూర్: మండలంలోని కొందాపూర్ శివారులోని గైనిగుట్ట సమీపంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. గ్రామ శివారులోని గుట్ట ప్రాంతంలో కొందరు తవ్వకాలు జరిపి కబ్జాకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ విషయమై వారం రోజుల క్రితం తహసీల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. సర్వే చేపట్టి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని, లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బాలకృష్ణ, సాయిలు, పోశెట్టి, రాజు పాల్గొన్నారు.



వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 -	బహిర్భూమి (తెలుగు) - 10.50, మిస్టర్ సెలెబ్రిటీ (తెలుగు) - 1.30 చిట్టిపొట్టి - 4.15 జోకర్ ఫోలి ఏ డేయస్ (ఇంగ్లీష్) - 7.15 సత్యం సుందరం - 10.30
స్క్రీన్-2 -	దేవర(తెలుగు)-11.00, 02.35, 6.10, 9.45
స్క్రీన్-3 -	కాళి (తెలుగు) - 11.05 జోకర్ ఫోలి ఏ డేయస్ (ఇంగ్లీష్) - 1.15, దక్షిణ (తెలుగు) - 4.30, దేవర - 7.00, రామ్‌నగర్ బన్నీ - 10.35
స్క్రీన్-4 -	స్వాగ్ (తెలుగు) - 12.00, 3.20, 6.40, 10.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	దేవర పార్ట్-1 - 12.55 4.10,
స్క్రీన్-2	దేవర పార్ట్-1 (తెలుగు)- 10.30 సత్యం సుందరం - 1.40 7.30 రామ్‌నగర్ బన్నీ -4.30 10.30
స్క్రీన్-3	స్వాగ్(తెలుగు)- 10.25 1.30 7.30 10.30 దక్షిణ (తెలుగు)-4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	దేవర పార్ట్-1 (తెలుగు)- 11.15 2.50 6.25 10.00
స్క్రీన్-2	స్వాగ్(తెలుగు)-12.25 7.00 జోకర్ ఫోలి ఏ డేయస్ (ఇంగ్లీష్)-3.45 సత్యం సుందరం(తెలుగు)-10.20
స్క్రీన్ -3	జోకర్ ఫోలి ఏ డేయస్(ఇంగ్లీష్)-12.35 6.00 9.15 కాళి(తెలుగు)- 3.50
స్క్రీన్ -4	బహిర్భూమి (తెలుగు)-11.05 మిస్టర్ సెలెబ్రిటీ (తెలుగు)-1.45 చిట్టిపొట్టి (తెలుగు)-4.30 దక్షిణ (తెలుగు)-7.30 రామ్‌నగర్ బన్నీ (తెలుగు)-10.00
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	స్వాగ్ (తెలుగు)
నటరాజ్	సత్యం సుందరం (తెలుగు)
విజయ్	దేవర పార్ట్-1(తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,400	వెండి (కిలో)	94,500
22 క్యారెట్స్	72,335		

- నిజామాబాద్ బిజినెస్